కామెడీకథ

# పాపం గోపాలం

''ఒకే మ్ గోపాలం... నీ కొడుక్కి వయసు మీద పడ్తోంది, ఏ ఒక్క పంచాంగంలో కూడా మంచి ముహూర్తమే దొరకడం లే నీకు?'' ఆఫీసుకు రెడీ అవుతోన్న కొడుకుని ని ర్మలమ్మ టైపులో నిలదీసింది గంగమ్మ.

లంచ్‌బాక్స్‌ని బ్యాగ్‌లో సర్దుక ''ఏవండీ! అత్తగారు చెప్పింది అక్షరమక్షరం నిజం. మన బ్బాయికి ఏజ్ బారవుతోం దండీ... సిగ్గుతో నలుగురి ముందు తలెత్తుకు తిరగలేకపోతు న్నాను. బాధగా ఉందండీ!'' గొ గుతూ వచ్చింది అంజలి వంటింట్లోంచి.

భార్య చేతిలోంచి బ్యాగందుకుని ''మ వా వెధవ సిగ విప్పేసి ఎంచక్కా జడల్లుకో. ఏ బాధా ఉండదు. ఎటంటే టు హాయిగా తలెత్తుకు తిర గొచ్చు.'' ముసిముసిగా నవ్వుతూ అన్నాడు గోపాలం.

''ఏ వయసులో జరగాల్సిన ముచ్చట ఆ వయసులో జరిగితేనే బాగుంటుంది. జోకు లాపి నా మనవడి గురించి సీరియస్‌గా ఆలోచించేదేమైనా ఉందో లేదో అది చెప్పరా ముందు.'' పాలం వంక గుర్రుగా చూసింది గంగమ్మ.

అరిగిపోయిన సీన్ అన్నట్లు ఎప్పట్లాగే వా రి వైపూ ఓ టైపు లుక్కేసి డిజిటల్ సౌండ్‌తో నిట్టూర్పొకటి వదిలాడు.

''ఊర్కునేది లేదిక. ఈ రోజు అటో టో తేల్చిపడేస్తాను. ఆఫీసులో అందర్నీ ఏకబిగిన ఎంక్వయిరీ చేసేసి ఏది ఉ మమైన ఛ!... ఛ!! ఏది అత్యుత్తమ స్కూల్లో తెల్సుకుంటాను. ఇదే నా శ ం'' అంటూ భీషణ ప్రతిజ్ఞ కూడా చేసాడు గోపాలం.

''జుట్టు మాత్రం ముడేయకండేం...'' రకటించింది భార్య.

''సర్సరే గానీ నా శపథం నెరవేరే వరకు ప త్రం పాతకాలం నాటి మన ఈ గుమ్మం తొక్కను గాక తొక్కను'' అన్నా గోపాలం సీరియస్‌గా ముఖం పెట్టి.

''ఇది నీకేం కొత్తా? ఎన్నిసార్లనలేదు. మ్మం తొక్కను... గుమ్మం తొక్కనూ అని. లెక్కడితే ఇది నూట పద రోసారనుకుంటాను. గుమ్మం తొక్కకూడదన్నాను... తొక్కను.. అంటు హవ్వ! తెలివిగా ఎన్నిసార్లు గుమ్మం మీదినుంచి గెంతుకుంటూ ఇంట్లో పొరురబడలేదూ?'' బుగ్గనొక్కుకుంది గంగమ్మ.

నాలిక్కొరుక్కున్నాడు గోపాలం.

''ఈసారలా మాట తప్పరనుకుంటానత్త య్యా! ఉదయం టిఫిన్లో కారం దట్టించాను. ఆవగింజంతైనా ఆవేశం వచ్చుం పోదు'' దెప్పిపొడిచింది భార్య.

'అహో!... ఏమి ఈ సతీ వైపరీత్యము అని మనసులో నాటకీయంగా వాపోతూ - హార్లిక్స్ తాగని వాడిలా నీరసప తూ వెళ్లొస్తానని జెయింట్‌గా చెప్పేసి గుమ్మాన్ని తొక్కి మరీ గబుక్కు ఇంట్లోంచి బయటపడ్డాడు గోపాలం.

★ ★ ★

ఆఫీసులోకి అడుగుపెడుతూనే డెయిలీ సీరియలంత సాగదీసి మరీ తన సమస్యని కొలీగ్స్ ముందుంచాడు గోపాలం. మాంచి స్కూల్ పేరొకటి చెప్పమని వేడుకున్నాడు కూడా. నైవేద్యంగా తేనీటిని సమర్పించుకొన్నాక!

''ఏంజిల్స్ స్కూల్ బావుంటుంది.'' చెప్పాడు టైపిస్ట్ శీను.

''ఎందుకని?'' ప్రశ్నించాడు గోపాలం.

''మా బేబీని అక్కడే చేర్పించాను. ఎందుకంటే ఏం చెప్పను? ఏంజిల్స్ లాంటి మేడమ్స్ ఉన్నారక్కడ. చదువుమాట మా ఆవిడెరుగు. వాళ్లందం చూసి అడ్మిట్ చేశాను.'' అంటూ మెలికలు తిరిగి పోసాగాడతను.

నచ్చలేదు గోపాలానికి.

''ఎ టు జెడ్ అనే స్కూలొకటి సిటీ ఔట్ స్కర్ట్స్‌లో ఉందయ్యా గోపాలం. దానికి బాగా పేరుంది. దూరంగా ఉంటుందన్న మాటే గానీ చదువు స్టాండర్డ్‌గా ఉందిట. నా మాట విని ఆ స్కూల్లో ట్రై చేసి చూడు'' హెడ్‌క్లర్క్ గుర్నాథం సలహా విసిరాడు.

అచ్చం ఈ స్కూల్నే పక్కింటాయన ఒకానొక సందర్భంలో సూచించి ఉండడం మూలాన, మధ్యాహ్నం అవర్స్‌లో సూపరింటెండెంట్‌గారిని ఓ గంట పర్మిషన్ అడిగి ఎ టు జెడ్ స్కూల్‌ని దర్శించుకోవడానికి వెళ్లాడు గోపాలం.

''మా స్కూల్లో మీ పిల్లల్ని చేర్పించాలంటే ముందుగా ఎగ్జామ్ ఉంటుందండీ!'' తెలియపర్చాడు ప్రిన్సిపాల్ కమ్ కరస్పాండెంట్.

ఓస్ ఇంతే కదా అనుకుని, ''స్కూళ్లలో ఇది కామననుకుంటాను. ఏ టైపు ఎగ్జామినింగ్‌కైనా మా అబ్బాయి రెడీ. మా వాడికి అయిదు దాటాయి. జస్ట్ యల్.కె.జిలో సీటివ్వాలి'' అన్నాడు గోపాలం ఉత్సాహంగా.

''మరదే... తొందర పడ్డమంటే!'' అంటూ జారి పడ్తోన్న కళ్లద్దాల్లోంచి గోపాలం వంక ఎగాదిగా చూసి, ''మా స్కూల్లో కామన్‌గా ఏవీ ఉండవు. అంతా డిఫరెంట్ టచప్పే! ఎగ్జామ్ తీసుకునేది పిల్లాడిక్కాదు. పేరెంట్స్‌కి!'' చెప్పాడు ప్రిన్సిపాల్ తాపీగా.

ఆ మాట చెప్పట్లే పేల్చూనే ధామ్మని విరుచుకుపడిపోయాడు గోపాలం.

అటెండర్ రావడం.... నీళ్ళు చల్లడం... గోపాలం కోలుకోవడం-తేరుకోవడం... వగైరాలు సీన్ బై సీన్ చకచకా జరిగిపోయాక

''ఎగ్జామ్‌లో మీరు పాసవుతే అప్పుడు మీ వాడికి సీటిచ్చే విషయం ఆలోచిస్తాం'' అంటూ ముగింపు టచిచ్చాడు ప్రిన్సిపాల్.

సరేనంటూ వినయంగా తలూపి, ఎగ్జామ్ కమ్ ఇంటర్వ్యూ డేట్ ఫిక్స్ చేసుకుని వెనుదిరిగాడు గోపాలం అనబడే ఓ అభాగ్య పేరెంట్.

వారం రోజులు ఏకబిగిన లీవ్ పెట్టేసాడు గోపాలం. బుక్‌స్టాల్‌కి వెళ్లి కొన్ని జి.కె పుస్తకాలు తెచ్చుకున్నాడు. 'పేరెంట్స్‌కి కోచింగ్' అనబడే ఓ కోచింగ్ సెంటర్ కనబడిందో చోట. అది చూసి 'భళిరా ఎనిమిదో వింతని బోల్డాశ్చర్యపోయాడు. ఇలాంటి కోచింగ్ సెంటర్లూ ఉంటాయా అన్పించిందతనికి. అయితే అటు పోక, తాను కొనుక్కున్న బుక్స్‌తోనే సీరియస్‌గా కుస్తీపట్టాడు.

మధ్యమధ్యలో పుత్రరత్నమొచ్చి పుస్తకాల్ని అటు లాగి ఇటు లాగి నానా హంగామా చేసినా విసుక్కోక ... కించిత్ టైమ్ కూడా వేస్ట్ చేయక... రాత్రింబవళ్ళూ బాగా ప్రిపేరయ్యాడు.

అతను తిన్నా తినకపోయినా వేళకి టీలు- టిఫిన్లూ అమర్చి తన పతిభక్తిని



నిరూపించుకుంది సతీమణి అంజలి.

కొడుకు పాసయ్యేలా చూడమని... వడికి సీటొచ్చేలా చేయమని... రామకోటి గ్రటా రాసీ రాసీ గోపాలం న టున వీర తిలకంగా విభూతిని దిద్దింది గంగమ్మ.

★ ★ ★

ఎగ్జామ్ కమ్ ఇంటర్వ్యూకి బాగా చిక్కి యి వచ్చిన గోపాలాన్ని ''ఇంతదానికే అంతలా చిక్కిపోతే, మా చేతికి చిక క ఇంకెంతలా చిక్కుతారోగా!'' అన్నట్లు ఎగాదిగా చూసి కంప్యూటర్ రూ కి అతగాడిని తీసుకెళ్లాడు ప్రిన్సిపాల్.

కంప్యూటర్ ముందు కూర్చున్నారిద్దర

''ఈ కంప్యూటర్‌లో ప్రశ్నలు ఫీడ్ పెట్టాం. మొదటి ప్రశ్నకి కర్రెక్ట్ సమాధానం చెప్పారనుకోండి. డొనేషన్‌లో 25శాతం తగ్గింపు ఉంటుంది. అలాగే రెండవప్రశ్నకి 50శాతం, మూడవ ప్రశ్నకి 100శాతం ఉంటుంది'' ప్రిన్సిపాల్ చెబుతోంటే స్టార్‌ప్లస్ 'కౌన్ బ గా కరోడ్‌పతి' కార్యక్రమం కళ్ల ముందు ఫ్లాష్‌లా మెరిసింది గోపాలానికి.

''ఆర్ యూ రెడీ?'' అమితాబ్ బచ్చ త బిల్డప్ ఇస్తూ అతను హుషారుగా అడుగుతోంటే జుట్టు పీక్కోవాలన్నంత మోషన్ ఫీలయ్యాడు సదరు గోపాలం. దీనికంటే 'ఆ' కార్యక్రమానికి టెండవుతే కోటిరూపాయలు ఈజీగా గెల్చుండేవాన్నిగా... అనే ఆలోచన చ్చింది గానీ, స్కూల్లో పిల్లాడికి సీట్ మాత్రం దొరకదుగా! తనని తాను క ట్రోల్ చేసుకున్నాడు.

''మొదటి ప్రశ్న అడగబోతున్నాను. ఆర్ యూ రెడీ?''

ఎలిమెంటరీ క్లాసు పిల్లాడిలా మొదటి సారి టైతో వచ్చిన గోపాలం- టై సరి చేసుకుంటూ ''యస్'' అన్నాడు స్టయిల్‌గా.

కంప్యూటర్ ఆపరేట్ చేయడం ప్రారంభించాడు ప్రిన్సిపాల్.

మొదటి ప్రశ్న: "A,B,C,D...లు ఎన్ని?''

ఆ ప్రశ్న కంప్యూటర్ తెరమీద కనబడగానే మూర్ఛ వచ్చినంత పనయ్యింది గోపాలానికి. ఇంత టి ప్రశ్నకి అంతంత బుక్స్‌ని బుర్రబద్దలయ్యేలా అహోరాత్రులు చదివానే అని వాపోయాడు.

గోపాలం వాలకాన్ని గమనించి ''నే ముందే చెప్పలా ప్రశ్నలు చాలా సింపుల్‌గా ఉంటాయని'' అంటూ పల్లికిలించాడు.

పళ్ళ ప్రదర్శన బ్రేకిచ్చి,''ఎ-4, బి-26, సి-56, డి-అంతగా తెలీదు'' అనే నాలుగు జవాబుల్ని చెప్పాడు.

వాటిని చూస్తూ దీర్ఘాలోచనలో మునిగిపోయిన గోపాలాన్ని చూస్తూ ''చెప్పండి సమాధానం'' అన్నాడు.

''ఇరవై ఆరు. అంటే సమాధానం బి'' టక్కుమని చెప్పాడు గోపాలం.

''ఆర్ యూ ష్యూర్?''

అతని బిల్డప్‌ని చూస్తోంటే... తలమీద బాది, కంప్యూటర్ పగులగొట్టి, రేసుగుర్రంలా బయటకు పరుగులంకించుకోవాలన్నంత ఇది కల్గింది గోపాలానికి.

అయినా పైకి మాత్రం ''ష్యూర్...ష్యూర్'' అన్నాడు.

ఎనుగంటి వేణుగోపాల్

''లాక్ చేయమంటారా?'' అనడుగుతుం ే సరేనని తలూపాడు.

'జవాబు నాలుగు. సరైన సమాధానం-ఎ' ునే ఆన్సర్ వచ్చింది కంప్యూట ర్‌లో.

అచ్చొసి, ''యువర్ ఆన్సర్ ఈజ్ రాంగ్ స్టర్ గోపాలం'' అనే ప్రిన్సిపాల్ మాట విని ఢామ్మని విరుచుకుపడిపోయాడు ోపం గోపాలం.

అతన్ని లేపి ''రిలాక్స్... రిలాక్స్'' అంట ు భుజం తడ్తూ, ''మీ అన్సర్ ఎలాగ తప్పంటే... మేం అడిగింది A,B,C,I ు ఎన్నని? కానీ మీరు చెప్పిన జవాబుకి ఇంగ్లీషు లెటర్స్ ఎన్ని? అనే ప్రశ్న ఉ ూల్సింది''

భోరున ఏడ్వాలన్పించింది గోపాలానికి. 'ధైర్యంబు విలోలంబయ్యె'' పద్యం పాడబోయి బాగోదని ఊరుకున్నాడు

''సో మొదటి ప్రశ్నకి కరెక్ట్ సమాధానం ప్పలేకపోయారు'' అంటూనే ''మీ అబ్బాయిని స్కూల్లో ఎందుకు చేర్పిం ునుకుంటున్నారు?'' అనే ప్రిన్సి పాల్ రెండవ ప్రశ్న వినబడగానే ''వెరీ సింపుల్ అంటూ సమాధానం చెప్పడా నికి ఉపక్రమించాడు గోపాలం.

గోపాలం వంక 'ప్చ్! అమాయక చక్రవర్తి అన్నట్లో లుక్ విసిరి ప్రిన్సిపాల్ నాలుగు సమాధానాలిచ్చాడిలా.

''ఎ-చదువుకోసం, బి-టైం పాస్ ( ుం, సి-అల్లరి భరించలేక, డి-బ్యాంకులో ఉన్న డబ్బుల్ని ఊడ్చి పెట్టడ ికి''

ఆలోచన్లో పడ్డాడు గోపాలం. ఈసారి చ ు తెలివిగా సమాధానమివ్వాలి. లేకపోతే బావుండదు. వీడికేం రాదు. శుద్ధ ముద్దననుకునే ప్రమాదముంది. వారం రోజుల ప్రిపరేషన్ కూడా బూడిదలో పోసిన పన్నీరవుతుందనుకొని, మొదటి ప్రశ్న తాలూకు డీప్ అనుభవంతో

''ఎ- చదువుకోసం అనే జవాబిస్తానని మీ ుకుంటున్నారు కదూ! నో... నో మీ ట్రిక్స్ పట్టేసా. అందుకనే ఈసారి చా ు ఇంటెలిజెంట్‌గా సమాధానం ఇస్తున్నాను. సరైన ఆన్సరేంటంటే, డి-బ్యాం ులో ఉన్న డబ్బుల్ని ఊడ్చి పెట్ట డానికి'' అన్నాడు గోపాలం హుషారుగా.

''మరోసారి ఆలోచించండి. ఇది సరైన ూాబు అవుతుందో కాదో...'' ముఖంలో ఎలాంటి ఎక్స్‌ప్రెషన్స్ ఇవ్వకుండా ప్పాడు ప్రిన్సిపాల్.

''ఆలోచించాల్సిన పనేం లేదు. ఐ యాం ష్యూర్''

''కంప్యూటర్ లాక్ చేసేదా?''

''తప్పకుండా''

మూడు సెకన్ల అనంతరం ''మీ జవాబు ుండీ గోపాలం గారూ. పిల్లల్ని ఎవరైనా స్కూల్లో చేర్పించేది ఎందుకు? మీ ుట్టిబుర్ర కాకపోతై ఎ-చదువు కోసం కాదా?'' కంప్యూటర్లోకి తొంగిచూ ు చాలా కామ్‌గా చెప్పాడు ప్రిన్సి పాల్.

మరునిముషం 'ఢబ్'మన్న చప్పుడుకి ుందనుకుంటూ కంప్యూటర్ వంక చూసాడు. అది బాగానే ఉంది. పక్క చూసాడు. గోపాలం అక్కడా లేడు. మరేమైనట్టు? కిందికి చూసాడు. ఏ గుర్తొచ్చి...కిందపడి గిలగిలా కొట్టుకుంటున్నాడు గోపాలం. మూర్ఛరోగం వచ్చినవాడిలా! ఎ టు జెడ్ అనే స్కూల్ పేరుకి అర్థం తెలిసి వచ్చిన వాడిలా!!

★ ★ ★

గోపాలం మరో స్కూల్ గేటు తొక్కాడు.

ప్రిన్సిపాల్‌ని కలిసాడు. స్కూల్ వాతావరణం బాగా నచ్చిందతనికి. పేరెంట్స్‌కి ఎగ్జామ్‌లూ వగైరా లేవుట. హమ్మయ్య అని ఊపిరి పీల్చుకు న్నాడు గట్టిగా. ఫీజుల వివరాలు వగైరా మాట్లాడితే పిల్లాడ్ని బడిలో చేర్చడమనే ప్రహసనం విజయవంతం అయినట్లే నుకుని

''ఫీజుల వివరాలు చెబితే...'' అంటూ నసిగాడు. మాస్టారి ముందు చేతులు కట్టుకుని నిలబడ్డ ఎల్.కె.జి స్టూడెంట్‌లా అతి వినయాన్ని ఒలక బోస్తూ.

''జస్ట్ రెండువేలు. అది కూడా మీ కోసం. మీ అమాయకపు మొహం చూసి. చాలా తగ్గించి చెబుతున్నాను'' చెప్పాడ ప్రిన్సిపాల్. బెలూన్‌లా ఉబ్బిపో యాడు గోపాలం. అద్దంగానీ ఉంటే ఓ సారి మొహాన్ని చూసుకోవచ్చనుకు న్నాడు. ఎంతమాయకంగా ఉందోనని!

''అబ్బ... ఇంత తక్కువ ఫీజులా ఈ బడిలో? నా అదృష్టం కాకపోతే అంటూ తబ్బిబ్బవుతూ ''ఇయర్లీకి పెట్టారేంటండీ ఫీజులు...'' అనడిగాడు యమ సంతోషంగా.

''ఇయర్‌కా?!'' అంటూ బోల్డాశ్చర్యపోతూ, ''మంత్లీ... మంత్లీకి రెండు వేలండీ బాబూ'' అంటూ ఆగి గోపాలం గుండె వంక చూసాడు ఆగి ఉంటుందేమోనని.

ఆగలేదు సరికదా అన్నాడు గోపాలం.'టోటల్‌గా అన్నమాట' తనలో తనే గొణుక్కున్నట్టు.

''హబ్బే... అందుకనే మీది అమాయకపు మొహమని ముందే చెప్పాను. డ్రెస్‌లకి, బుక్స్‌కి, ఎగ్జామ్ ఫీ...వీటన్నింటికి వేరేగా ఉంటాయి. ఈ అమౌంట్ కేవలం ఎడ్యుకేషన్‌కి మాత్రమే నన్నమాట'' చెప్పాడు తాపీగా.

''ఎడ్యుకేషన్‌కి అంత ఫీజా?'' నోరు బార్లా తెరిచాడు.

డొనేషన్ లేదు అనంటే ఏదో అనుకున్నాడు. విషయం ఇదన్నమాట.

''మరి. మా స్కూల్లో కంప్యూటర్ విద్య నేర్పుతాం'' అన్నాడు ప్రిన్సిపాల్ హుందాగా. ఎవరెస్ట్ శిఖరమెక్కిస్తాం, చంద్రమండల యాత్ర చేయిస్తాం అన్నం తీజీగా.

''ఎల్.కె.జికి కంప్యూటరెందుకండీ?'' బుర్రగోకున్నాడు గోపాలం అర్థం గాక.

''ఎల్.కె.జి. నుంచే ఎ.బి.సి.డిల్ని కంప్యూటర్‌లో నేర్పుతామన్నమాట. పలకమీద దిద్దించడం, బుక్కుల్లో రాయించడం ఓల్డెస్ట్ ఫ్యాషన్ కదండీ!''

కళ్ళు బైర్లు కమ్మినయ్ గోపాలానికి.

ముసిముసిగా నవ్వుకుంటున్నాడు ప్రిన్సిపాల్.

''చిక్కావు చేతిలో చిలకమ్మా...'' అనే పాట బయట హాల్నుంచి విన్పి స్తోంది సన్నగా.

అక్షరాల్ని కంప్యూటర్‌లో నేర్పడం కంప్యూటర్ విద్యా? సరికొత్త నగ్నస త్యాన్ని తెలుసుకున్న జ్ఞానియై... వెర్రిచూపులు చూస్తూ బయటకు పరుగు లంకించుకున్నాడు గోపాలం.

★ ★ ★

పిల్లవాడి అడ్మిషన్ కోసం స్కూళ్ల చుట్టూ తిరిగీ తిరిగీ విసిగి వేసారిన గోపాలానికి జ్ఞానోదయమయ్యింది. ఆ జ్ఞానోదయం ఓ వినూత్నమైన నిర్ణయానికి దారితీసింది.

ఫ్రెండ్స్‌ని పెట్టుబడి కోసం తలా ఇంతా సాయమడిగి, తన భార్యని కరస్పాండెంట్‌గా పెట్టి, మాంచి శుభముహూర్తాన తనే ఓ స్కూల్ ఓపెన్ చేశాడు.

మొట్టమొదటి అడ్మిషన్‌గా తన కొడుకునే చేర్చుకున్నాడు బడిలో. ●

